బీఆర్ఎస్ సమావేశానికి తరలిన పార్టీ శ్రేణులు

కరీంనగర్‌లో నిర్వహించిన సమావేశ వేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాజీ మంత్రి రాజేశం గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

కోరుట్ల: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కోరుట్ల గులాబీ శ్రేణులు

సారంగాపూర్/కోరుట్ల, మార్చి 23: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశానికి జిల్లా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. కాగా, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల నుంచి పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సాగి సత్యం రావు, మెరుగు రాజేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తేలు రాజు, నేరెళ్ల సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు అనంతుల గంగారెడ్డి, కిషన్, మాజీ ప్రజాప్రతినిధులు భుక్యా అరుణ్‌కుమార్, పల్లపు వెంకటేశ్, అజ్మీర శ్రీలత-శ్రీనివాస్, రవీందర్, సంతోష్‌కుమార్, లింగన్న, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ జిల్లా మాజీ సభ్యులు ప్రసాద్, నాయకులు గంగాధర్, జలేందర్, అరవింద్, రాజ్‌కుమార్, స్వామి, తిరుపతి, జగన్, మల్లేశ్, రాంచంద్రం, గంగాధర్, మధునాయక్, భాస్కర్ నాయక్, వెంకటేశ్, తదితరులున్నారు. కోరుట్ల నుంచి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, పార్టీ నాయకులు రవీందర్, సంతోష్, రహీం పాషా, తదితరులు తరలివెళ్లారు.

సారంగాపూర్: మండల కేంద్రం నుంచి కరీంనగర్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు చలో అసెంబ్లీ

- ముట్టడికి పిలుపునిచ్చిన రైతు ఐక్యవేదిక
- పసుపునకు మద్దతు ధర, పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ, రైతు భరోసా కోసం పోరుబాట
- జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్న రైతులు

మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో నినాదాలు చేస్తున్న రైతులు

మెట్‌పల్లి, మార్చి 23: తమ సమస్యల పరిష్కారం కోసం రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతాంగం మరోసారి పోరుబాట పట్టింది. ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూలత లేకపోవడంతో రైతులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేసేందుకు సిద్ధమయ్యారు. తమ డిమాండ్ల సాధనపై ప్రభుత్వ నిర్లక్ష్య దోరణిని నిరసిస్తూ ఈనెల 24న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి రైతు ఐక్యవేదిక తరఫున పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. పసుపు క్వింటాల్‌కు రూ.15 వేలు మద్దతు ధర, పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ, రైతు భరోసా సాధించడమే లక్ష్యంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి జిల్లా నుంచి రైతులు తరలివెళ్లనున్నారు. ఇప్పటికే మండల కేంద్రాలు, గ్రామాల్లో రైతు ఐక్యవేదిక నాయకులు తిరిగి రైతులను సంఘటితం చేశారు. ప్రభుత్వానికి తమ సత్తా చూపించి సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు తరలిరావాలని రైతు ఐక్యవేదిక నాయకులు పిలుపు ఇచ్చారు. కాగా , ఈ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు రైతు ఐక్యవేదిక నాయకులు, రైతులను ఎక్కడికక్కడ అరెస్టు చేయాలని పోలీస్ యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. ఇందులో భాగంగా శనివారం రాత్రి నుంచి అసెంబ్లీ ముట్టడికి సన్నాహాలు చేపట్టిన రైతు ఐక్యవేదిక ముఖ్యనాయకుల కదలికపై పోలీసులు నిఘా పెట్టినట్లు తెలిసింది.

పన్నులు సకాలంలో చెల్లించాలి

- పట్టణాభివృద్ధికి సహకరించాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

మెట్‌పల్లిటౌన్: పట్టణం లో ఇంటిపన్ను వసూళ్ల వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, మార్చి 23: ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ కోరారు. జగిత్యాలలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇంటి పన్ను, ఎల్ఆర్ఎస్ రుసుం వసూలు చేస్తున్న తీరును ఆదివారం ఆయన పరిశీలించారు. పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్స్ యజమానులను కలిసి రెండు రోజుల్లో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు, ఇంటి పన్ను బకాయిదారులకు ఫోన్ చేసి ఈనెల 31లోగా చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 100 శాతం పన్ను వసూలు చేయడంపై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

రాయికల్, మార్చి 23: పట్టణంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇంటి పన్ను, ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేస్తున్న తీరును కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఓ బకాయిదారుతో మాట్లాడి, ఇంటి పన్ను చెల్లించాలని కోరగా వెంటనే చెల్లించాడు. ఏళ్ల తరబడిగా ఇంటి పన్ను చెల్లించని బకాయిదారులకు రెడ్ నోటీసు జారీ చేయాలని, అయినా పన్ను చెల్లించని పక్షంలో నల్లా నీటి సరఫరా, కరెంటు కనెక్షన్ నిలిపివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ వెంకటి, సిబ్బంది ఉన్నారు.

మెట్‌పల్లి టౌన్, మార్చి 23: పట్టణంలోని పలు వార్డుల్లో కలెక్టర్ సత్యప్రసాద్ పర్యటించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇంటి పన్ను వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలు ఇంటి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, అధికారులు అక్షయ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న బీఆర్ఎస్ మండల నాయకులు

అక్రమ అరెస్టులు సరికాదు

మల్లాపూర్, మార్చి 23: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి పార్టీ శ్రేణులు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అంజరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడు కల్లెం మహిపాల్‌రెడ్డి, ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వనతడపుల నాగరాజ్, మాజీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, తదితరులున్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

మేడిపల్లి: పోలీస్ స్టేషన్‌లో కూర్చున్న రెడ్డి సంఘం ఉమ్మడి మేడిపల్లి మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, రైతు ఐక్యవేదిక నాయకులు

రాయికల్/మేడిపల్లి/కథలాపూర్, మార్చి 23: అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని రైతు ఐక్యవేదిక మండల నాయకుడు తురగ శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. ఈనెల 24న రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా శనివారం రాత్రి ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ రైతులకు పంట రుణమాఫీ, పసుపునకు మద్దతు ధర, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, రెడ్డి సంఘం ఉమ్మడి మేడిపల్లి మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, రైతు ఐక్యవేదిక మేడిపల్లి, భీమారం మండలాలధ్యక్షులు తిరుపతి, ఆదిరెడ్డిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అలాగే, కథలాపూర్ మండలం రైతు ఐక్యవేదిక నాయకులు సంజీవ్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సంబురాలు

వేదికపై పూర్వ విద్యార్థులు

కోరుట్ల, మార్చి 23: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1973-1975 ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని సీఎంఎస్ గార్డెన్‌లో స్వర్ణోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 60 మంది విద్యార్థులు తమ కుటుంబాలతో వచ్చి రోజంతా ఉల్లాసంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు బాలె గంగాధర్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. పూర్వ విద్యార్థులకు భోజన, అల్పాహార దాతగా న్యాయవాది నీలగిరి శంకర్‌రావు-ప్రసూన దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రూపు వ్యవస్థాపకుడు తులసి కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు మేడి కిషన్, చిలమంతుల ఛత్రపతి, వనపర్తి లింగయ్య, నరేందర్ రెడ్డి, సురేశ్, చెన్న విశ్వనాథం, బొడ్డ ఆంజనేయులు, ఎంఎస్ మూర్తి, నీలకంఠం, సామిల్ నాయక్, అశోక్, నర్సయ్య, చింతకింది రాజేంద్రప్రసాద్, శ్రీనివాస మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల, మార్చి 23: వృద్ధుల సంరక్షణ, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. జగిత్యాలలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి, ఎండీ యాకూబ్, అశోక్ రావు, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు శివానందం, మెట్‌పల్లి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, కమలాకర్, ప్రభాకర్‌రావు, దేవరెడ్డి, వీరారెడ్డి, గంగాధర్, దుబ్బేశం, గంగా రెడ్డి, దేవేందర్ రావు, నర్సింగరావు, నారాయణ, ఇంద్రయ్య, డిండిగాల విఠల్, సత్యనారాయణ, దేవరాజం, సుధాకర్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

'మన గ్రామ ఆరోగ్య సహాయనిధి' ఏర్పాటు

కథలాపూర్, మార్చి 23: కథలాపూర్ మండలం తాండ్ర్యాల గ్రామంలో 'మన గ్రామ ఆరోగ్య సహాయనిధి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులంతా ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సమావేశమయ్యారు. ఇందులో సభ్యత్వం తీసుకునేవారు రూ. 1,000 చెల్లించాలని నిర్ణయించారు. గ్రామంలో ఉన్న అంబులెన్స్ నిర్వాహణ, పేదలు అనారోగ్యానికి గురైతే చికిత్స కోసం ఆర్థిక సాయం అందించేందుకు ఈ నిధులు వినియోగించుకోవాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

కొడిమ్యాల, మార్చి 23: మండలంలోని రామ్‌సాగర్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండ విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు డబ్బు జగన్‌మోహన్‌రెడ్డి, ఆనందరావు, అమర్‌నాథ్‌రెడ్డి, అంజయ్య, చక్రదర్ తదితరులు పాల్గొన్నారు.

కెమెరా క్లబ్ నూతన కార్యవర్గం

సమావేశమైన కెమెరా క్లబ్ సభ్యులు

కోరుట్ల, మార్చి 23: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పట్టణ కెమెరా క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తడుక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా భారతాల నరేందర్, కోశాధికారిగా విజయ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ సభ్యులు కొక్కుల మురళి, ఆడెపు శ్యామ్, అల్లె ఆనంద్, నల్ల రతన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కస్తూరి రాకేశ్, వేముల శ్రీనివాస్, కస్తూరి శ్యామ్, గుడ్డల శ్రీనివాస్, వంగరి వంశీ, చలిగంటి వినోద్‌కుమార్, దీపక్, రుద్ర నాగరాజ్, తాటికొండ కృష్ణ ప్రసాద్, ఫొటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-AII

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

EAPCET (Demo on 24-3-2025)
POLYCET (Demo on 6-4-2025)
Advance 10th :Maths, Physical Science, Biology (State & CBSE Classes Starts From 25-4-2025)
6th to 9th IIT Foundation
I to V Class : Foundation Course (Classes starts From 25-4-2025)
VARSHINI TUTIONS
Opp: Srikanth Dental Hospital Kalyannagar, Godavarikhani.
Cell: 9866117748

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కోరుట్ల రచయిత్రికి మహిళా శక్తి పురస్కారం

జగిత్యాల/కోరుట్ల, మార్చి 23: కోరుట్ల పట్టణానికి చెందిన రచయిత్రి అడువాల సుజాత రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మహిళ సాహిత్య సాంస్కృతిక సంస్థ పాలమూరు, ప్రమీల శక్తి పీఠం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో సాహితీ సేవలకు గానూ కోరుట్లకు చెందిన అడువాల సుజాతకు రాష్ట్ర స్థాయి మహిళా శక్తి పురస్కారాన్ని నిర్వాహకులు అందజేశారు. సుజాతకు పురస్కారం రావడం పట్ల జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత, చిందం సునీత, కటుకం కవిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్ హర్షం వ్యక్తం చేశారు.

ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పాపన్న

పాపన్నకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారులు

జగిత్యాల/జగిత్యాల రూరల్, మార్చి 23: జగిత్యాలలోని వాణీనగర్ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. కాగా, అధ్యక్షుడిగా బొల్లం పాపన్న విజయం సాధించగా, ఎన్నికల అధికారి రాజేశుని శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నూనె శ్రీనివాస్, రాజేశుని జీవన్, కోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, మార్చి 23: ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా ఎలగందుల వీరేశం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ నిర్వాహకులు సత్యనారాయణ, చింత శివకుమార్, నాగమల్ల శ్రీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యుల వినతి

జగిత్యాల, మార్చి 23: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను జగిత్యాల టౌన్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో కెమిస్ట్, డ్రగ్గిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు హరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవరావు, కోశాధికారి రాజేందర్, మహేందర్, ప్రభాకర్, హనుమాండ్లు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

జగిత్యాల, మార్చి 23: రాజీవ్ యువ వికాస్ పథకం ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు కూడా వర్తించేలా చూడాలని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రస్తావించగా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ఎమ్మెల్సీని ఆదివారం జగిత్యాలలోని విద్యానగర్ వాడకట్టు ఆర్యవైశ్య సంఘం సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మామిడి శ్రీనివాస్, కొల్లూరి శ్రీనివాస్, పల్లెర్ల లింగన్న, హరీశ్, కాంతయ్య, ఆర్యవైశ్య మహాసభ హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఉత్తూరి గంగాధర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

కోరుట్ల రూరల్, మార్చి 23: మండలంలోని మోహన్‌రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2004-2005 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు వెంకటాపూర్ శివారులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

కోరుట్ల, మార్చి 23: కోరుట్ల పోలీస్ సర్కిల్ పరిధిలో రోడ్డు మూలమలుపుల వద్ద ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ రాములు తెలిపారు. ఎస్పీ అశోక్‌కుమార్ చేపట్టిన 'సురక్షిత ప్రయాణం' కార్యక్రమంలో భాగంగా సర్కిల్ పరిధిలోని మేడిపల్లి, కోరుట్లను ఆనుకొని జాతీయ రహదారితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రమాదకరమైన మూలమలుపుల వద్ద వాహనదారుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులతో సమీక్షించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఏరియా, నంది చౌరస్తా, కొత్త బస్టాండ్ ఏరియా, మాదాపూర్ క్రాస్ రోడ్, గుమ్లాపూర్ క్రాస్ రోడ్, మోహన్ రావు పేట క్రాస్ రోడ్, మేడిపల్లి ఎల్లమ్మ టెంపుల్, డాంబర్ ప్లాంట్, పీఎస్ఆర్ గార్డెన్ ఏరియాలను పరిశీలించారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు కోసం తగు సూచనలు ఇచ్చారు. ఇక్కడ సీఐ సురేశ్ బాబు, కోరుట్ల, మేడిపల్లి ఎస్ఐలు రామచంద్రం, శ్యామ్ రాజ్ ఉన్నారు.

ఆర్థిక సాయం

మల్యాల (కొడిమ్యాల), మార్చి 23: మల్యాల మండల కేంద్రానికి చెందిన సట్ట లత ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. కాగా, ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఎన్నారై భూక్యా రాజేందర్-స్వర్ణలత దంపతులు రూ. 10 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగ వనిత, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ధర్మపురి, మార్చి 23: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ధర్మపురి ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్ పేర్కొన్నారు. మండలంలోని దోనూర్ గ్రామంలో ఆదివారం దోనూర్ ప్రీమియం లీగ్(డీపీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగనబట్ల దినేశ్, వేముల రాజేశ్, సంగ నర్సింహులు, చిరుత మల్లేశం, మధుకర్, లక్ష్మణ్, జగన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి, మార్చి 23: పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ గ్రామాధ్యక్షుడు ఎండీ షబ్బీర్ తండ్రి సాయబ్ ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నరెందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఎండీ రహీం, జానీపాషా, విజయ్‌యాదవ్, లచ్చయ్య, శ్రీనివాస్, తదితరులున్నారు.

వ్యాన్, లారీ ఢీ

- ఇద్దరికి గాయాలు

మేడిపల్లి, మార్చి 23: వ్యాన్, లారీ ఢీకొని బోల్తా పడిన ఘటన మేడిపల్లి-మోహన్‌రావుపేట జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం ఉదయం కోరుట్ల నుంచి జగిత్యాలకు కారబూజ కాయల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్, వరంగల్ నుంచి మిర్చి లోడ్‌తో వస్తున్న లారీ మేడిపల్లి-మోహన్‌రావుపేట జాతీయ రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్యామ్‌రాజ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా, దవాఖానకు తరలించారు. క్రేన్ సహాయంతో రోడ్డుపై ఉన్న లారీని పక్కకు తొలగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంటల పరిశీలన

జగిత్యాల రూరల్, మార్చి 23: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్, గుట్రాజ్‌పల్లి, అనంతారం, హైదర్‌పల్లి, కండ్లపల్లి గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు విరాళం

మేడిపల్లి, మార్చి 23: భీమారం మండలం మన్నెగూడెం శివారులో పల్లగుట్టపై నిర్మిస్తున్న గణపతి, శ్రీరామ, వేణుగోపాలస్వామి, అయ్యప్ప, విఘ్నేశ్వరస్వామి ఆలయాలకు గ్రామానికి చెందిన గోనె శ్రీహరి దంపతులు రూ. 51000 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేశ్, మాజీ ఎంపీటీసీ సత్యారావు, సభ్యులు కటుకం రమేశ్, కిషన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోరుట్ల, మార్చి 23: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆదివారం 41 మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల 14 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, రాజం, సత్యనారాయణ, వెంకటేశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, అనిల్, ప్రభాకర్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మన్నెగూడెం వాసికి లీడర్‌షిప్ మెడల్ అవార్డు

మేడిపల్లి, మార్చి 23: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్-271 కటుకం సురేందర్‌కు లీడర్‌షిప్ మెడల్ అవార్డును చెన్నైలోని ఇంటర్నేషనల్ కన్వేన్షన్‌లో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలచంద్రన్ అందజేశారు. కాగా, కటుకం సురేందర్‌కు అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు బాలగంగాధర్‌శాస్త్రి, కటుకం రాజేంద్రప్రసాద్, కైలాస నాగేశ్వర్‌రావు, బండ్ల గజానందం, కటుకం రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి

కథలాపూర్, మార్చి 23: విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని సీఐ సురేశ్‌బాబు ఉపాధ్యాయులకు సూచించారు. కథలాపూర్‌లోని కళాధార పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, ఎస్ఐ నవీన్‌కుమార్, పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి, డైరెక్టర్ దివాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కమలాకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

షాహిదీ దివస్

కోరుట్ల/మల్లాపూర్/మేడిపల్లి/కథలాపూర్, మార్చి 23: పట్టణ శివారులోని పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాలలో ఆదివారం నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల ఆధ్వర్యంలో షాహిదీ దివస్ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్‌గురు వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేశ్, యువజన వలంటీరు గణేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం చిట్టాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయికుమార్, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్, నాయకులు బర్ల మల్లేశ్, లక్ష్మీనారాయణ, ప్రణయ్, అశోక్, పోచయ్య, మహేశ్, రమేశ్, రవి పాల్గొన్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, సీపీఐ నాయకులు మొనుగూరి హన్మంతు, ఎర్దండి భూమయ్య, మహేశ్, గంగాధర్, గంగనర్సయ్య, గంగారాజం, ఆనందం, కథలాపూర్ మండలం సిరికొండలో యువజన సంఘాల నాయకులు కాసోజి ప్రశాంత్, గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, ప్రతాప్, ప్రమోద్, శ్రీకర్, శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కోరుట్ల: షాహిదీ దివస్‌లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు